పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శనివారం 02- 05 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

## హార్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



1 హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మిగతా 2లో

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం



1 హర్మూజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్

1 దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక

1 వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన

1 సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హర్మూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని మిగతా 2లో

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



1 ట్రంప్‌నకు... పోప్ చురకలు

1 పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

1 యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. మిగతా 2లో

## దక్షిణాదికి కాంగ్రెస్ చారిత్రక ద్రోహం



T మహిళా బిల్లును అడ్డుకోవడంపై బండి సంజయ్ నిప్పులు

T దక్షిణాది రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు

T విపక్షాల ద్వంద్వ నీతిని ఎండగట్టిన మంత్రి

T లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, ఇండి మిగతా 2లో

« 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ

« మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి

« డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం

« దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి

« బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు.

« బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.

« కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.

« భవిష్యత్‌లో బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

« 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

« ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు

# మేం వ్యతిరేకం కాదు

**వాళ్లకు పట్టిన పరిస్థితే చంద్రబాబుకు...**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నాది..**

**మా మధ్య చిచ్చు పెట్టకండి..**

**దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా**

బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలకు మనుగడ ఉండదని సీఎం రేవుంత్ రెడ్డి అన్నారు. బిహార్ మాజీ సీఎం నితీశ్ కుమార్, మహారాష్ట్ర మాజీ సీఎం ఏక్ నాథ్ షిండే పరిస్థితి చూస్తునే ఉన్నామని, భవిష్యత్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మిగతా 2లో



## గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా స్పందన లేదు



z రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.

z రైతుల గురించి ఆలోచన లేదు, చదువుకునే యువకుల గురించి ఆలోచన లేదు.. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే ఆలోచన లేదు.

z గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నరు. బీదవాళ్లే కదా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పిల్లలే కదా.. విషాహారం తిని చనిపోతుంటే కనీసం స్పందన కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని ధ్వజమెత్తారు

రైతులేమన్నా గానీ రాజకీయాలే ముఖ్యమన్నట్టు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

## విపక్షాలన్నీ ఏకమైతే

# ప్రభుత్వానికి ఓటమి తప్పదు

**ఎన్డీయే వైఫల్యానికి ఇది నిదర్శనం: ప్రియాంకా గాంధీ**

1 మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ని ప్రియాంక ఆసక్తికర వ్యాఖ్యలు

1 ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన పెద్ద విజయమని వ్యాఖ్య

1 ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయన్న ప్రియాంక

1 - రేవంత్ రెడ్డికి ప్రియాంక అభినందనలు- ప్రతిపక్ష ఐక్యతకు మద్దతుగా నిలిచినందుకు ప్రియాంకకు సీఎం కృతజ్ఞతలు



లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్

కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ

కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం

కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ

జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో మిగతా 2లో

## మహిళా బిల్లును వ్యతిరేకించి

# విపక్షాలు పెద్ద తప్పు చేశాయి

**విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు: ప్రధాని మోదీ**

1 విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయి: ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం

1 భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ

1 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు.



131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. శనివారం జరిగిన మిగతా 2లో

## రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా.. ఎంఐఎం ప్లాన్: కిషన్ రెడ్డి



v డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

v డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు.

డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ నేతలు మిగతా 2లో

హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైంది

రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.

జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు.

ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.

రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి గారి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.

## అది హైబ్రిడ్ కాదు

# క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

**తేజస్వి సూర్య మాటలకు గుండెలు రగిలిపోతున్నాయి**

**మేమే ఉంటే మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం**

**కార్యకర్తలకు కొట్లాటలు.. మీకు విందులా?**



రాజకీయ విలువలున్న సీనియర్ నేత జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుందని మాజీ మంత్రి, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. జీవన్ రెడ్డి ఈ నెల 20వ తేదీన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?తో పాటు జగిత్యాలలో హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే మిగతా 2లో

## రేవంత్ సభను విజయవంతం చేయాలి: శ్రీధర్ బాబు



8 సోమవారం కాటారంలో సీఎం రేవంత్ కార్యక్రమం

8 మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం

8 కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక మిగతా 2లో

## హోర్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు

చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరుచుకున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడం లేదా త్వరలో పూర్తిగా అందుబాటులోకి రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారని ట్రంప్ తెలిపారు. చైనాలో జరగబోయే తమ సమావేశం ప్రత్యేకంగా.. చారిత్రాత్మకంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలుసుకునేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని.. ఈ సమావేశంతో చాలా విషయాలు సాధ్యమవుతాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.అధ్యక్షుడు ట్రంప్ మే నెలలో చైనాలో పర్యటించనున్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక దక్షిణాసియాకు రావడం ఇదే తొలిసారి. చైనాతో పాటు పాకిస్థాన్‌లో కూడా పర్యటించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరితే సంతకాలు చేసేందుకు పాకిస్థాన్‌లో కూడా పర్యటిస్తానని ట్రంప్ పేర్కొన్నారు.ఫిబ్రవరి 28న ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హతమయ్యారు.

## అమెరికా దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్‌ను మళ్లీ మూసేస్తాం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే, ఇరాన్ నుంచి తీవ్రమైన హెచ్చరిక వెలువడింది. దిగ్బంధనం కొనసాగితే హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేయాల్సి వస్తుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ స్పష్టం చేశారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఘలీబాఫ్.. "నిర్ణీత మార్గంలో, ఇరాన్ అనుమతితో మాత్రమే హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణాలు సాగుతాయి. దిగ్బంధనం కొనసాగితే, ఈ జలసంధి తెరిచి ఉండదు" అని హెచ్చరించారు. అబద్ధాలతో వారు యుద్ధం గెలవలేదని, చర్చల్లోనూ వారికి ఏమీ దక్కదని ఆయన అన్నారు. జలసంధి తెరిచి ఉంటుందా? లేక మూసి ఉంటుందా? అనే విషయాన్ని క్షేత్రస్థాయి పరిస్థితులు నిర్ణయిస్తాయని, సోషల్ మీడియా కాదని ఘలీబాఫ్ వ్యాఖ్యానించారు. గంట వ్యవధిలోనే ట్రంప్ ఏడు అబద్ధపు ప్రచారాలు చేశారని ఆయన ఆరోపించారు.అంతకుముందు లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగుతున్నంత కాలం వాణిజ్య నౌకల రాకపోకలకు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటించారు. దీనిపై స్పందించిన ట్రంప్.. ఇరాన్‌తో తమ 'లావాదేవీ' పూర్తయ్యే వరకు నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని, అయితే ఈ ప్రక్రియ చాలా త్వరగా ముగుస్తుందని తెలిపారు.

## " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పరోక్షంగా ట్రంప్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తిక్కరేస్తే అంతే సంగతులు. ఏవరికైనా వార్నింగ్ ఇస్తారు. ఈ దేశంపైనైనా దాడికి తెగబడతారు. ఇటీవల ఆ జాబితాలో పోప్ లియో-14 చేరారు. ఆయన బలహీన పోప్ అని అతనికి ఆ పదవి తన వల్లే వచ్చిందన్నారు. ఆయన విదేశాంగ విధానం చాలా దారుణమని మితిమీరిన ఉదారవాదం కనబరుస్తున్నారని తెలిపారు. అమెరికా అధ్యక్షున్నే విమర్శించే పోప్ తమ దేశానికి వద్దని విరుచుకపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలకు పోప్ సైతం ఎక్కడా తగ్గకుండా సమాధానం ఇచ్చారు.ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న పోప్ మీడియాలో ఇలా మాట్లాడారు " యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.అంతేకాకుండా తమ స్వార్థపు లక్షాలను సాధించడానికి వీరు భగవంతుని పేరు వాడుకోవడం చాలా బాధకరమన్నారు. విధ్వంసం కోసం బిలియన్లు ఖర్చు చేసే వారు విద్య, పునరావాసంపై దృష్టిసారించరు. దేనినైనా నాశనం చేయడానికి ఒక్క క్షణం చాలు. కానీ సరిచేయడానికి ఒక జీవితకాలం కావాలి" అన్నారు. అయితే పోప్ పర్యటనకు అక్కడ విశేష స్పందన లభించింది. బబెండా నగరంలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరయి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఇస్లామిక్, క్రైస్తవ మత నాయకులతో పోప్ లియో ఒక శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## దక్షిణాదికి కాంగ్రెస్ చారిత్రక ద్రోహం

కూటమి దేశ దక్షిణాది రాష్ట్రాలకు చారిత్రక ద్రోహం చేశాయని ఆయన ధ్వజమెత్తారు. వెలుపల "దక్షిణాది గౌరవం" అంటూ నినదించే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత ప్రయోజనాలను కాపాడే బిల్లును చంపేశాయని ఆయన విమర్శించారు. ఈ మేరకు శనివారం (ఏప్రిల్ 18, 2026) ఆయన 'శ' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు తమ రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని బండి సంజయ్ హెచ్చరించారు. జనాభాను నియంత్రించి, విద్య, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల గొంతు నొక్కేలా సీట్ల సర్దుబాటు జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముప్పు నుండి దక్షిణాదిని కాపాడేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఒక రక్షణ కవచంలా 131వ సవరణ బిల్లును తెచ్చిందని, కానీ విపక్షాలు దానిని అడ్డుకుని రాజకీయ స్వార్థాన్ని ప్రదర్శించాయని మండిపడ్డారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ లో స్పష్టమైన హామీ ఇచ్చారని, దక్షిణాది సీట్లను 50 శాతం పెంచేందుకు కూడా సిద్ధమని ప్రకటించినా విపక్షాలు మౌనంగా ఉండిపోయాయని బండి సంజయ్ గుర్తు చేశారు. మహిళలకు న్యాయం చేసే, భవిష్యత్ తరాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రతి ప్రాంతాన్ని రక్షించేందుకు కృషి చేస్తుంటే, విపక్షాలు కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నాయని, ఈ ద్రోహాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు.

## గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా స్పందన లేదు

బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రైతుల గురించి ఆలోచన లేదు, చదువుకునే యువకుల గురించి ఆలోచన లేదు.. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే ఆలోచన లేదు. గురుకులాల పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నరు. బీదవాళ్లే కదా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పిల్లలే కదా.. విషాహారం తిని చనిపోతుంటే కనీసం స్పందన కూడా లేదు ఈ ప్రభుత్వానికి అని ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి సర్కార్‌కు అసలు ఏం జరుగుతుంది..? ఎలాంటి చర్యలు తీసుకున్నామన్నా ఆలోచన కూడా లేదు. రైతులు చనిపోతుంటే మీరు ధైర్యంగా ఉండండి అని చెప్పే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదన్నారు. యూరియా బుక్ చేసుకుంటే నాగ్‌సాని పల్లెలో ఉన్న రైతుకు కోస్గిలో వచ్చిందట. అక్కడ షాపు దగ్గరికి పోయి తెచ్చుకోవాలట. మరి అక్కడి నుంచి ఇక్కడిదాకా రైతుకు ట్రాన్స్‌పోర్టేషన్ ఎవరిస్తరు రైతుకు. ఇవన్నీ ఏదో ఒకటి చేయాలనే ఆలోచన లేని పనులన్నారు. మరి కేసీఆర్ ఉన్నప్పుడు రైతులకు ఎరువు, యూరియా సమస్యలు ఎందుకు రాలేదు. అంటే చిత్తశుద్ధి ఉన్న నాయకుడు ఉన్నడు కాబట్టి రైతులకు వర్షం పడే కంటే రెండు నెలల ముందే కేసీఆర్ ప్రణాళిక వేసుకున్నారన్నారు.

## రేవంత్ హైబ్రిడ్ ఫార్ములా.. ఎంఐఎం ప్లాన్: కిషన్ రెడ్డి

తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఘాటు విమర్శలు చేశారు. మహిళల రిజర్వేషన్లకు మజ్లిస్ వ్యతిరేకం అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ ఫార్ములా.. అసదుద్దీన్ చెప్పినది అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..'డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. నార్త్, సౌత్ మధ్య యుద్ధం వస్తుందని మాట్లాడుతున్నారు. ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం చేస్తామని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. రెవెన్యూ ఎక్కువగా వస్తుందని హైదరాబాద్‌లోనే రేవంత్ అసెంబ్లీ సీట్లు పెంచుతారా?. డబ్బు ఎక్కువగా ఉన్న వారికి ఎక్కువ ఓటు విలువ ఇస్తారా? అని ప్రశ్నించారు.మహిళల రిజర్వేషన్లకు మజ్లిస్ వ్యతిరేకం. హైదరాబాద్‌లో తమ సీట్లు పోతాయని మజ్లిస్ భయం. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కుమ్మక్కై తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన ఫార్ములాను రేవంత్ రెడ్డి ద్వారా అసదుద్దీన్ చెప్పించారు. నియోజకవర్గాలు పెరిగితే మహిళలు, యువతకు కొత్త అవకాశాలు వస్తాయి. కొత్త నాయకత్వం వస్తే తమ పీఠాలు కదులుతాయని మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకుంటున్నారు. ఎంఐఎం మహిళలకు వ్యతిరేక రాజకీయాలు చేస్తోంది. మహిళా రిజర్వేషన్‌కు అడ్డుపడాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఎంఐఎం కలిపింది. మహిళలను అనగదొక్కే పార్టీ మజ్లిస్ పార్టీ' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ రాజకీయ పార్టీ ప్రధాని మోదీ ఫొటోను వాళ్ల ఆఫీసుల్లో పెట్టుకోవాలి. ఏపీలో లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి పెరుగుతాయి. తమిళనాడులో లోక్‌సభ సీట్లు 39 నుంచి 59కి పెరుగుతున్నాయి. సౌత్‌లో పెరిగినట్టుగానే నార్త్‌లో కూడా లోక్‌సభ సీట్లు పెరుగుతాయి. దేశమంతా ఒకే నిష్పత్తిలో సీట్లు పెరుగుతున్నప్పుడు వచ్చిన నష్టమేంటి?. సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని అడ్డుకోవాలి. గెజిట్ నోటిఫై కాకుండా రాజ్యాంగ సవరణ చేయలేం. అన్ని పార్టీలతో మాట్లాడినప్పుడు ఒప్పుకుని పార్లమెంట్‌కు వచ్చాక అడ్డుకోవడమేంటి? అని ప్రశ్నించారు.

## రేవంత్ సభను విజయవంతం చేయాలి: శ్రీధర్ బాబు

విజయవంతం చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథనిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కాటారంలో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి రైతు భరోసా పథకమే నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా బాధ్యతలను కేటాయించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. కాటారం సభ ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటి చెప్పబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం కాదు

బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పెడతారని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్?సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికేనని వాటిని అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనన్నారు. 2/3 మెజారిటి వచ్చినంత మాత్రాన అన్నీ చట్టాలు చేయలేం 2/3 మెజారిటీ ఉందని ప్రధానిగా ఉన్న వ్యక్తి తానే రాజునని చట్టం చేసుకుంటే కుదురుతుందా అని ప్రశ్నించారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయి. తానే రాజునని చంద్రబాబు చట్టం తెస్తే ఒప్పుకుంటారా? డిక్టేటర్ షిప్ ని ఎవరూ అంగీకరించరన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో దేశానికి పెనుప్రమాదం తప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన..శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోవడంపై ధన్యవాదాలు తెలిపారు. మధ్యాహ్నం ఢిల్లీలోనే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక ప్రకటన చేశారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కానేకాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీఏ మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకున్నామని, మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని సీఎం రేవంత్ తెలిపారు. రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చివేసి ఉండేదన్నారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, తాము అందుకు వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు.రాజకీయ అధికారం బీజేపీ దగ్గరున్నా.. ఆర్థిక వనరులు మాత్రం రాష్ట్రాల నుంచే అందుతున్నాయని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల లోపు 2023 నాటి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే.. అందుకు మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని, సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి, మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండికూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. అందుకోసం దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత తానే తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై తమకూ చిత్తశుద్ధి ఉందని, ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలో తేలుతుందన్నారు. కానీ మహిళా రిజర్వేషన్లలోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని డిమాండ్ చేశారు. సోమవారమే పార్లమెంటులో ఆమోదించి, సోమవారం నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు.డీలిమిటేషన్ పేరుతో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టొద్దని ప్రధాని నరేంద్రమోదీని కోరారు. తమకు రాజకీయాలకంటే దేశమే ముఖ్యమని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఓటు హక్కు తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ లాంటి గొప్పనేతలు దేశాన్ని నడిపించారని, బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఇప్పటివరకూ మహిళలకు దక్కలేదని పోల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అంశాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. డీలిమిటేషన్ తో పార్లమెంట్ సీట్లను 850కు పెంచి.. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని పెద్దకుట్ర పన్నిందని రేవంత్ ఆరోపించారు.2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటామని అన్నారు. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని అన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు.సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేసి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే పెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య చిచ్చుపెట్టవద్దని ముఖ్యమంత్రి కోరారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లను 850కి పెంచి బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్ర చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరాగాంధీ వంటి గొప్ప నేతలు కాంగ్రెస్ పార్టీ తరపున దేశాన్ని నడిపించారని, బీజేపీ నుంచి ఇప్పటి వరకు మహిళ పార్టీ అధ్యక్షురాలు కాలేదని విమర్శించారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు.ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు.

# అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జగిత్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు ఒక స్పష్టమైన క్లారిటీ వచ్చేసిందని 'రేవంత్ రెడ్డి పోవాలి, కేసీఆర్ రావాలి' అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అనడానికి జీవన్ రెడ్డి గారి చేరిక ఒక సజీవ సాక్ష్యం అన్నారు.నిన్న పార్లమెంటులో జరిగిన రెండు పరిణామాలు తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడమేనన్నారు. ఆయన తన వ్యాఖ్యల పట్ల బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ వ్యాఖ్యలను వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గం అని మండిపడ్డారు. తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు చూస్తుంటే తెలంగాణ ప్రజల గుండెలు రగిలిపోతున్నాయని కేసీఆర్ నాయకత్వంలో సకల జనులు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కించపరుస్తారా? అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, లోక్‌సభ, రాజ్యసభలో బిల్లులు పాసై, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ప్రజాస్వామిక పద్ధతిలో తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు.కనీస అవగాహన లేకుండా తెలంగాణపై, ఉద్యమంపై బీజేపీ నేతలు విషం చిమ్ముతున్నారని ఒక ఎంపీ తప్పు మాట్లాడితే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం దాన్ని ఖండించాల్సింది పోయి సమర్థించడం దారుణం అన్నారు. బీజేపీ తక్షణమే తేజస్వి వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ మనోభావాలను దెబ్బతీసిన పార్టీగా బీజేపీ మిగిలిపోతుందన్నారు. నిన్నటి లోక్‌సభ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మన ఎంపీలు సభలో ఉండి ఉంటే తేజస్వికి తెలంగాణ బిడ్డల తరపున దీటైన, మూతి పగిలే సమాధానం చెప్పేవాళ్లం అన్నారు.మన రాష్ట్రం నుంచి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా పెదవులు మూసుకొని మౌనంగా కూర్చున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంటే ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని నిలదీశారు.అదే రాజ్యసభలో ఉన్న ముగ్గురు బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం ప్రాజెక్టులపై అవాకులు చవాకులు పేలిన కేంద్ర జల వనరుల మంత్రికి దీటైన సమాధానం ఇచ్చారని స్పీకర్‌ను కలిసి ఆధారాలు చూపించి రికార్డులను సైతం సవరించారన్నారు. రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న బడే భాయ్ ఛోటే భాయ్ బంధం మరోసారి బట్టబయలైందని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడించాలని బీజేపీ పిలుపునిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీలో బీజేపీ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఇంటికి భోజనానికి వెళ్లారని విమర్శించారు. కార్యకర్తలేమో కొట్లాడుకోవాలి.. మీరేమో విందులు చేసుకోవాలా? అని నిలదీసారుడీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ విధానం ఏంటో ఇవాళ స్పష్టమైందని అది హైబ్రిడ్ కాదు క్రాస్ బ్రీడ్ అని సెటైర్ వేశారు. ఈ క్రాస్ బ్రీడ్ సిద్ధాంతం రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి అర్థమవుతుందో లేదో అని ఎద్దేవా చేశారు. బడే భాయ్?కి భయపడే తెలంగాణను అవమానించిన తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా కనీసం స్పందించలేదన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్లమెంటులో కొట్లాడినట్లు నాటకాలు ఆడుతూ మహిళలకు తీరని ద్రోహం చేశాయని మహిళా బిల్లుకు నిజంగా చట్టబద్ధత కల్పించాలనుకుంటే దాన్ని డీలిమిటేషన్ ప్రక్రియతో ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. బీజేపీకి పార్లమెంటులో 2/3 మెజార్టీ లేదని, 68 సీట్లు తక్కువ ఉన్నాయని ఆ పార్టీకి స్పష్టంగా తెలుసు. కేవలం రాజకీయాల కోసమే, ఎటువంటి చిత్తశుద్ధి లేకుండానే మహిళా బిల్లును తీసుకొచ్చారన్నారు. మహిళా రిజర్వేషన్లపై బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏనాడో నిరూపితమైందని కేసీఆర్ నాయకత్వంలో మొదటి తెలంగాణ శాసనసభలోనే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఘనత మా పార్టీదేనన్నారు.దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వానికి ఓటమి తప్పదు

ఈ బిల్లు వీగిపోవడాన్ని ఆమె ప్రజాస్వామ్యానికి దక్కిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు అసలు మహిళల హక్కుల కోసమో లేదా డీలిమిటేషన్ కోసమో తెచ్చింది కాదని ఆమె విమర్శించారు. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ వ్యూహాన్ని తిప్పికొట్టాయని, తద్వారా లోక్‌సభలో అధికార పక్షాన్ని ఓడించగలిగామని ఆమె పేర్కొన్నారు.ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఒక 'చీకటి రోజు' అని ప్రియాంక వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక కీలక బిల్లు లోక్‌సభలో ఓడిపోవడం ఇదే తొలిసారి అని, ఇది వారి వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం ఆడుతున్న రాజకీయ క్రీడను ప్రజలు గమనిస్తున్నారని, విపక్షాల ఐక్యత ఈ ఓటమి ద్వారా స్పష్టమైందని ఆమె పునరుద్ఘాటించారు.నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలకు సంబంధించి బీజేపీ విధానంలో లోపాలను ప్రజల ముందుంచడంతోపాటు ప్రత్యామ్నాయ సూచనలు చేసి దక్షిణాది రాష్ట్రాల ఐక్యతకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందించారుదిల్లీలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా దక్షిణ భారత దేశంతోపాటు ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలను బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రజాస్వామ్య విరుద్ధ రాజ్యాంగ సవరణను అడ్డుకోవడం, దేశ భవిష్యత్తును కాపాడేందుకు ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ ప్రజల తరపున ప్రియాంకకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఏకగ్రీవంగా ఆమోదం పొందిన మహిళా బిల్లుతో సంబంధం లేకుండా, మహిళా సాధికారత పేరుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, అనవసరమైన డీలిమిటేషన్ అజెండాను ముందుకు తీసుకొచ్చారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సీఎంతో అన్నారు. డీలిమిటేషన్ వెనుక ఉన్న బీజేపీ కుట్రను అడ్డుకున్నామని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో విపక్షంపై బురద జల్లే కుట్ర చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి ఇది మొదటి దెబ్బ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తాజాగా ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'కేంద్రం తెచ్చిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో ప్రజాస్వామ్యం గెలిచింది. కేంద్ర ప్రభుత్వానికి ఇది మొదటి ఎదురుదెబ్బ. విపక్షాలన్నీ ఏకమైతే ప్రభుత్వానికి ఓటమి తప్పదని నిరూపితమైంది. ఇతర అంశాలతో మహిళా బిల్లును కలపొద్దు.

# మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి

కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి. కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి. రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ఘోరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కాంగ్రెస్‌తో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. అయినా అడ్డుకున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని పండుగ చేసుకోవడం దుర్మార్గం. ఈ బిల్లు ఎలా అప్రజాస్వామికమో రాహుల్ గాంధీ చెప్పాలి అని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన కేంద్రం.. మహిళా రిజర్వేషన్లతో పాటు డీలిమిటేషన్ సంబంధిత మొత్తం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే శుక్రవారం సాయంత్రం రాజ్యాంగ సవరణ-131పై లోక్‌సభలో ఓటింగ్ జరగ్గా మెజారిటీ చేరుకోలేక ఆ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్లకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని.. ఎన్డీయే ప్రభుత్వం రాజకీయానికి దిగిందని.. డీలిమిటేషన్ అంశాన్ని ఈ రిజర్వేషన్లతో ముడిపెట్టడంతోనే ఓడించామని విపక్షాలు చెబుతున్నాయి. అయితే డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించామని ఇటు కేంద్రం అంటోంది.మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మోడీ మండిపడ్డారు. ఇందుకు తప్పకుండా శిక్ష అనుభవిస్తాయని ఆయన హెచ్చరించారు. మహిళలకు తప్పకుండా విపక్షాలు సమాధానం చెప్పి తీరాల్సిందేనన్నారు. ఢిల్లీలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.అంతకుముందు ప్రధాని మోడీ అధ్యక్షతన దేశ రాజధాని పార్లమెంట్ హౌస్‌లో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం జరిగింది. దేశ భద్రత, ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, వివిధ మంత్రిత్వ శాఖలు చేపట్టిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, దాని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావంపై చర్చించారు. పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడటంతో పాటు, దేశవ్యాప్తంగా విద్యుత్ లభ్యతపై కూడా ప్రధాని అధికారులతో సమీక్షించారు.సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల లభ్యత, ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాపై ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆహారం, ఇంధనం, అలాగే ఇంధనం భద్రతకు సంబంధించి స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను ఖరారు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు.కందుల దుర్గేష్ తెలిపారు.

# సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీలల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు.అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికతో జగిత్యాలలో పండగ వాతావరణం నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జగిత్యాలలో పార్టీనేతలతో కలిసి ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. జగిత్యాల సభను ఎలాగైనా అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసిన ఎట్టిపరిస్థితుల్లో సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. రెండేళ్ల నుంచి మేడిగడ్డకు వెళ్లేందుకు సీఎంకు సమయం లేదా అని ప్రశ్నించారు. ఈ నెల 20న జరిగే సభకు సాయంత్రం 5.30 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల చేరుకుంటారని ఆయన రాకకోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన బిల్లు రాజకీయ కుట్రలో భాగమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 న జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు కేసీఆర్ హాజరవుతారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్'ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.

## శ్రమశక్తి అవార్డు అందుకున్న కార్మిక నాయకులు శ్రీ యారం పిచ్చి రెడ్డి



**బూర్గంపాడు మే 1 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు, రాష్ట్ర కార్మిక నాయకులు ఐ టి సి పి ఎస్ పి డి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యారం పిచ్చి రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మే డే సందర్భంగా అత్యున్నత మరియు ప్రతిష్టాత్మకమైన "శ్రమశక్తి పురస్కారం" ను కార్మిక శాఖ మంత్రి శ్రీ గెడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాజీలేని పోరాటం చేస్తూ, నిత్యం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు గాను ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నా జీవితంలో అత్యంత గొప్ప క్షణం. కార్మికుల ప్రతి శ్రమకు గుర్తింపుగా 'శ్రమ శక్తి అవార్డు' నాకు లభించిందని నేను భావిస్తున్నాను ఈ అవార్డు నాది మాత్రమే కాదు -- ఇది మాన అందరిది మీ అందరి సహాయ సహకారంతోనే నాకు ఈ గొప్ప గుర్తింపు సాధ్యమైందని భావిస్తున్నాను కార్మిక నాయకుడిగా నేను మీతో పని చేస్తూ, మీ శ్రమను గమనిస్తూ, మీ ఆకాంక్షలకు సహాయం చేస్తూ యాజమాన్యంతో పోరాడుతున్నాను భవిష్యత్తులో కూడా కార్మిక శ్రేయస్సు కోసం నా ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతూనే ఉంటాను అని అన్నారు ఈ పురస్కారాన్ని నన్ను ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు

## ఓదెలలో మేడే ఉత్సవాలు

కార్మికుల హక్కులకై పోరాడుదాం





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో హమాలి సంఘం అధ్యక్షులు సోమిశెట్టి లింగయ్య ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొన్నారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ హమాలి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసి హమాలి సంఘానికి ఒక గుంట ప్రభుత్వ భూమిని అందజేస్తానని హామీ ఇచ్చారు . అధ్యక్షులు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు నేడే నేడే భగ భగ మండే మేడే ప్రపంచ కార్మికుల గుండె మేడే హక్కులకై మండే చికాకు నగరంలో నెత్తురు చిందే రక్తం రేపటిలాడే ఎగిరే లాల్ జెండా కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామడుగు వెంకటేష్, సిపిఐ గ్రామ అధ్యక్షులు సూత్రాల స్వామి, అప్పని వీరస్వామి, గరిగంటి శంకరయ్య, కొక్కు సదానందం, పెండం సమ్మయ్య అలీమా తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ హైకోర్టులో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు నిర్వహించిన న్యాయవాదులు




**పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని:** శాంతి, అహింస, సమానత్వానికి ప్రతీక అయిన భగవాన్ గౌతమ బుద్ధుని జయంతిని తెలంగాణ హైకోర్టు న్యాయవాదులు అత్యంత గౌరవభావంతో, భక్తిశ్రద్ధలతో హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, దీపప్రజ్వలన చేసి ఆయన బోధించిన ధర్మ మార్గాన్ని స్మరించుకున్నారు. బుద్ధుని సందేశాలు సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఎంతో ప్రేరణనిస్తాయని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. నేటి సమాజంలో విభేదాలు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్న తరుణంలో బుద్ధుని ఆలోచనలు మరింత అవసరమని వారు పేర్కొన్నారు. సమాజానికి శాంతి, న్యాయం, ధర్మం అందించడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని న్యాయవాదులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు బుద్ధుని ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

బుద్ధం శరణం గచ్ఛామి । ధర్మం శరణం గచ్ఛామి । సంఘం శరణం గచ్ఛామి

## అర్బన్ ఎమ్మెల్యే ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపు..



**పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని ఇందూరు:** ఆస్తిపన్ను పై ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీ రిబేట్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త సద్వినియోగం చేసుకున్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను గురువారం రాత్రి ముందస్తుగా చెల్లించారు. ఇంటి పన్నుతో పాటు వ్యాపార సంస్థలకు సంబంధించిన పన్ను మొత్తం రూ. 11.75 లక్షలు చెల్లించారు. మున్సిపల్ శాఖ కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత....

– నూతన వస్త్రాలు అందజేసిన కాంగ్రెస్ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి



**దోమకొండ– మే. 01(పోరు తెలంగాణ న్యూస్:** ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని టీపీపీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున దోమకొండ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన. నాగుల దివిజ -అనిల్ మరియు బో రెడ్డి మానస -రాజిరెడ్డిల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా కాంగ్రెస్ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, మండల అధ్యక్షులు అనంతరెడ్డి వారందరికీ నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఆడం శంకర్ రెడ్డి, అబ్రబోయిన స్వామి, చాముండేశ్వరి ఆలయ చైర్మన్ సిద్ధారెడ్డి, నేతుల మల్లేష్ యాదవ్, బత్తిని సిద్ధారాములు, నేతుల సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నాగపూర్ గ్రామంలో మేడే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు పాదపూజ



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీలో గురువారం గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ పోలేపల్లి హేమలత లక్ష్మీనారాయణ పాదపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర చాలా కీలకమైంది అని చెప్పారు. శ్రమకు మించిన దైవం లేదని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంబరీ నర్సయ్య, వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ, కృష్ణవేణి, ప్రసాద్, విజయ, రామ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై శ్రామికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

– పగడాల మల్లేష్ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు






**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, మే 1:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో 14,15వ డివిజన్లో వివిధ ప్రాంతాల్లో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాదసిపిఐ ఆఫీసు వద్ద సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ జెండా ఆవిష్కరణ చేశారు. బొడ్రాయి సెంటర్లో ముద్ర బోయిన అప్పారావు, ఎస్సీ కాలనీలో పొట్ట నాగేశ్వరరావు, పగడాల బసవయ్య నగర్ లో రాపోలు కొండలు, అంకమ్మ గుడి వద్ద పోతురాజు వెంకటేశ్వర్లు, ముద్ర పోయిన వారి ఇంటి వద్ద తుపాకుల అప్పలస్వామి, ఆటో సెంటర్లో బుడిగె ఉపేందర్ వాగదాని వెంకయ్య ఇంటి వద్ద జంగాల శ్రీనివాస్, జంగాల వెంకటయ్య స్తూపం వద్ద వాగదాని వలరాజు ఎగరవేశారు. అనంతరం కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్ఖానాలు, ప్రైవేటు కంపెనీలు చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మికులు చేసిన పోరాట ఫలితంగా 8 గంటల పనిదినాలు సాధించుకున్నారని. నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా మే 1న కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. కార్మికుల శ్రమ దోపిడిని నాటి నుండి నేటి వరకు పెట్టుబడుదారులు, ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు, ప్రభుత్వాలు, పాలకులు కొనసాగిస్తున్నాయన్నారు. నేడు మనదేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని దీనివల్ల కార్మికులు కార్మిక సంఘాలను నిర్మాణం చేసుకోనివ్వకుండా, సమ్మెలు, ఇతర అనేక రకాల హక్కులను కోల్పోయే ప్రమాదంలో కార్మిక రంగం ఉందన్నారు. కార్మికులను విచ్చిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడుదారులకు దళారులుగా మారి కార్మికుల శ్రమ దోపిడిని కొనసాగించే కుట్రలు చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా శ్రమజీవులు ఐక్యం కాలని శ్రమజీవులకు అండగా సిపిఐ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, 15వ డివిజన్ కార్యదర్శి రావుల హనుమంతరావు. కొత్తగూడెం శాఖ కార్యదర్శి ముద్రబోయిన అప్పారావు, మత్యపారు సహకార సంఘం అధ్యక్షులు బుడిగ వెంకన్న, సిపిఐ సీనియర్ నాయకులు. షేక్. మీరా, చాగంటి వెంకట నరసయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, జంగాల రాజు, వాగదాని వలరాజు, పోతురాజు వెంకటేశ్వర్లు, అఖిల భారత యువజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు తుపాకుల శ్రీకాంత్, లింగం సూరి, మేడా చిన్ని, పొట్ట ప్రసాద్, బుడిగ ఉపేందర్, షేక్ పకీర్ సాబ్, పగడాల వెంకటేశ్వర్లు, చింతకాయల హనుమంతరావు, దొప్ప శ్రీనివాస్, షేక్ రజబ్ అలీ, లక్క వీరయ్య, పగడాల శ్రీను, అమరారపు ఉపేందర్, రావుల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా

నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్




**పోరు తెలంగాణ ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, ఖమ్మం, మే 1:** కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు. కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మండల వ్యవసాయ అధికారి భాస్కర్





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" లో భాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పి జె టి ఏ యు ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అనే నెల రోజుల అవగాహన కార్యక్రమశీలో శుక్రవారం ఓదెల మండలం, గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించారు ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా 1600 ల గ్రామాలలో కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో 64 గ్రామాల్లో జరిగే కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తున్నారు.

**శాస్త్రీయ పద్ధతులతో అధిక లాభాలు**

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడమేనని తెలిపారు. రైతులు యూరియా , రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట వైవిధ్యీకరణ పాటించాలని కోరారు. మార్కెట్‌లో అధిక గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారానే అధిక లాభాలు గడించవచ్చని ఆయన సూచించారు.

సిఫారసు చేసిన రకాలనే సాగు చేయాలి:


సేంద్రియ సాగు విధానం పాటించాలని అదేవిధంగా తొలకరి జల్లులతో పచ్చి రొట్ట ఎరువులైనటువంటి జనుము, జీలుగా, పెసర ను వేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, మోతాదుకు మించి ఎరువులను వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటున్న దని తెలిపారు. రైతు సోదరులు విశ్వ విద్యాలయం వారు సిఫార్సు చేసిన సన్న రకాలైన తెలంగాణ సోనా, కునారం వరి 2 (కె ఎన్ ఎం1638), సిద్ధి (డబ్ల్యూ జి ఎల్-44), హెచ్ఎంటి సోనా , జై శ్రీరామ్ వంటి వాటిని సాగు చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ( ఎం. ఏ. ఓ) . భాస్కర్ మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన ఎరువులు , పురుగుమందులు, సలహాలు సూచనలు పాటించడం వల్ల రైతులకు అధిక దిగుబడి లభిస్తుందని స్పష్టం చేశారు.

సేంద్రియ సాగు ,భూసార పరీక్షలు:

రైతులు సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు (సాయిల్ టెస్టింగ్) చేయించుకోవాలని కోరారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవి కుమార్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి, సేంద్రియ ఎరువులు వాడాలని , ప్రభుత్వం సిఫారసు చేసిన రకాలను ఎంచుకోవాలని తెలియజేస్తూ ఇటువంటి మంచి కార్యక్రమం రైతుల కోసం నిర్వహిస్తునందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కళాశాల శాస్త్రవేత్తలు డా.తిరుపతి, డా .విలేకర్, భాస్కర్ ఓదెల మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్ ప్రజా ప్రతినిధులు గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, మాడక గ్రామ సర్పంచ్ ఆవల ప్రసాద్, పెద్దలు , ఆదర్శ రైతులు ,ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమం, రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని అధికారులు వెల్లడించారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

– టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి–మే 01.(పోరు తెలంగాణ న్యూస్:–** కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీడియాతో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు వచ్చిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వైకుంఠదామం నిర్మాణం కోసం కొత్తగా డి.పి.ఆర్ తయారు చేసి ఎస్టిమేట్ వేయించాల్సిన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సుభాష్ రెడ్డి వైకుంఠ దామం నిర్మాణంకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కామారెడ్డి అభివృద్ధికి సేవ చేసేందుకు ముందుకు వచ్చే వారికి స్వాగతం పలుకుతామన్నారు. కామారెడ్డి సదర్ సంఘం పెద్దలతో ఈవిషయంలో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసుకొని వైకుంఠధామం అభివృద్ధి చర్యలు తీసుకోవాలన్నారు. గత మున్సిపల్ పాలకవర్గంలో హయాంలో టుఫిట్ కో ఫండ్ (ఞఖఫీ×ణ–జూ) నుంచి కోటి రూపాయలు విడుదల కాగా, సంబందించిన అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. కామారెడ్డి పట్టణ పరిధిలో ఉన్న అన్ని కుల సంఘాలు, సదరు సంఘాలు, ప్రతినిధులతో మాట్లాడి వైకుంఠ దామం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవా కార్యక్రమం ద్వారా ముందుకు వస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారిని స్వయంగా కలిసి అభినందిస్తామన్నారు. దీనికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ నుండి (చీూజ) ఇప్పించడానికి అవసరమైతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి, పిసిసి బొమ్మ మహేష్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి (చీూజ)ఇప్పిస్తామని టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. కామారెడ్డి ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధిపై శ్రద్ధ కనపరచడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరు సుధాకర్, క్రెడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, చాట్ల వంశీ, సలీం, కాంగ్రెస్ నాయకులు రంగా రమేష్ గౌడ్, మెహర్ బాబా గౌడ్, నర్సుల మహేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మహా ప్రతిష్ఠకు సిద్ధమైన సీతారామాంజనేయ స్వామి దేవాలయం





**కొత్తగూడెం ఆర్సి/పాల్వంచ,మే 01(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామంలో భక్తుల సంకల్పంతో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవాలు మే 5 నుండి 8వ తేదీ వరకు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మే 5న మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనంతో దైవకార్యాలకు మంగళప్రారంభం జరగనుంది. అనంతరం హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య వివిధ పూజలు నిర్వహించి ప్రాంతాన్ని పుణ్యమయం చేయనున్నారు. సాయంత్రం ప్రత్యేక దేవతా ఆరాధనలతో భక్తుల మనసులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించనున్నారు. మే 6న బుధవారం ఉదయం పూజలు కొనసాగించబడగా, మధ్యాహ్నం శ్రీ సీతారాముల దివ్య కల్యాణోత్సవం భక్తి భావంతో నిర్వహించబడుతుంది. సాయంత్రం వేదపారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ధ్యానంలో ముంచెత్తనున్నాయి. మే 7న గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం ప్రతిష్ఠా మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి సందేశాలను విస్తరింపజేయనున్నాయి. మే 8న శుక్రవారం ప్రధాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఉదయం 5 గంటల నుండి శుభకార్యాలు ప్రారంభమై, ఉదయం 9 గంటల 44 నిమిషాలకు వేదఘోషల నడుమ మహా ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠతో ఆలయ మహోత్సవానికి శ్రీకారం చుడనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం అందించనున్నారు. ఈ పుణ్యకార్యాల్లో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి, దైవ అనుగ్రహం లభిస్తాయని విశ్వసిస్తూ, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని గ్రామస్తులు భక్తిపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం



**పోరు తెలంగాణ నెక్కొండ, మే 1:** మండలంలోని పనికర గ్రామంలో వెలసిన ప్రాచీన లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. సాయంత్రం గ్రామస్తులు సంప్రదాయ ఎడ్ల బండ్లతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి విశేష సేవలు సమర్పించారు. అనంతరం రాత్రివేళ స్వామివారిని గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించగా, భక్తులు హారతులు పట్టి భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసి, స్వామివారి ఆశీస్సులతో గ్రామం శ్రేయస్సు, శాంతి కలగాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా ముగియడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## ప్రగతి నగర్‌లో పునర్జన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18వ రోజు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతం



**పోరు తెలంగాణ ప్రతినిధి దుర్గ భవాని:** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి సూచనల మేరకు శ్రీ బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పునర్జన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ 276 డివిజన్ 3 మంకీస్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రంలో 18వ రోజు (01-05-2026, శుక్రవారం) ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 5200 మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, కార్మికులు, పాదచారులు మజ్జిగను స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. ఈ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి , రఫియా బేగం , నవీన్ రెడ్డి (బౌరంపేట్), ఏ వి . రెడ్డి , సయ్యద్ రఫత్ , ఆంజనేయ వర్మ , బికాంషా , వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు మర్రెడ్డి ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళీకృష్ణ, డా. మద్ది నారాయణ రెడ్డి, చల్లా సందీప్ రెడ్డి, గంగిరెడ్డి ఆదిరెడ్డి, దాసరి మహేష్, భాస్కర్ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగినంత ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సమర్థ శిక్షణ శిబిరం.



**పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లాప్రతినిధి. కే.సదానందం మే.01,2026:** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమర్థ శిక్షణ శిబిరం లో రాష్ట్ర అధ్యక్షులు మిద్దేల జితేందర్ ఆధ్వర్యంలో తేది 27-4-2026 నుండి తేది 2-5-2026 వరకు జరిగే శిక్షణ శిబిరంలో రాష్ట్రంలో నీ 33జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు కార్యదర్శులు శిక్షణ శిబిరంలో నైపుణ్యత పార్టీ అభివృద్ధి సామజిక కార్యక్రమాలు ప్రతి సేవాదళ్ కార్యాకర్తలు నాయకులు సమాజ సేవలో ప్రజల బాదలను ప్రకృతి వైపారీత్యాలు వచ్చినప్పుడు సేవ సహకారం చేస్తుంది సేవాదళ్ 1923లో ప్రారంభం అయి దేశానికీ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారితో కొట్లాడి జైళ్లకు పోయి స్వతంత్ర ఉద్యమం చేసింది దీనికి మొట్ట మొదటి అధ్యక్షులు పంటిట్ నెహ్రు ఈ దేశ మొదటి ప్రధాని కూడా పంటిట్ నెహ్రు కాంగ్రెస్ సేవాదళ్ ఈ దేశ అభివృద్ధి కి స్వాతంత్ర్యనికి విద్య ఉద్యోగ వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేసినది ఈ దేశ అభివృద్ధి చేసేది ఏకైక పార్టీ కాంగ్రెస్. ఇట్టు-బొల్లి స్వామి తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు 9440645523 పాల్గొన్న వారు చొప్పదండి మల్లేశం, సంగేమ్ రాజుకుమార్, చొప్పదండి సతీష్, ఇంజపురి కుమార్.

## కత్తెరశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.





**పోరు తెలంగాణ ప్రతినిధి, మంచిర్యాల జిల్లా:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కత్తెరశాల వివో అధ్యక్షురాలు శారద పిలుపునిచ్చారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ప్రభుత్వం అదనపు బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకూడదని హితవు పలికారు. ధాన్యం సేకరణ పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్నే శారద,సింగన వేణి గట్టక్క, దేనవేనా రజిత, నాయకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ.



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లాప్రతినిధి మే.01,2026:** ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్ లు హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్,ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, ఉపాధ్యక్షులు తుంగపిండి శ్రీనివాస్, దాసరి ఎల్లారం, ఆసం కొమురయ్య, నాయిని శంకర్, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, ప్రచార కార్యదర్శి కలవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కాటాలు లేసి నాలుగు రోజులైనా పట్టించుకోని అధికారులు

### లారీలు రాక ఎదురుచూపులు



**పోరు తెలంగాణ సత్తుపల్లి ఆర్సి :- మే:1** కల్లూరు మండల పరిధిలో లింగాల గ్రామంలో రైతుల ధాన్యాలు కాంటాలు ఏసి నాలుగు రోజులైనా లారీలు రాక పై వాతావరణం బాగోలేక రైతులు ఆవేదన చెందుతున్నారు, చెన్నూరు సొసైటీ పరిధిలో కొన్న దాన్యం, మరియు డీసీఎంఎస్ ద్వారా కోన్న ధాన్యం కాటాలు వేసి నాలుగు రోజులైనా సుమారు ఒక 10, 15 లారీల ధాన్యం రోడ్లపై ఉన్నాయి ఈ ధాన్యం తీసుకెళ్లమని ఎవరు చెప్పాలో అర్థం కాని అయోమయ స్థితిలో రైతులు ఉన్నారు, ఇంకా లింగాల గ్రామంలో సుమారు ఒక 70 లారీలు ధాన్యం ఉంటుందని, ఏ మిల్లర్స్ రావడం లేదని వర్షాకాలం సమీపించటంతో చెడు వర్షాలకు ఆరుకాలం పండించిన పంట పాడైపోతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులని ఆదుకోవాలని అధికారుల కు కోరడం జరుగుతుంది

## మేడే దినోత్సవం సందర్భంగా నెక్కొండలో సిఐటియు జెండా ఆవిష్కరణ



**పోరు తెలంగాణ నెక్కొండ మే 1**ఈరోజు నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణ వద్ద మేడే సందర్భంగా ప్రపంచకార్మిక దినోత్సవం రోజున సిఐటియు జెండా ఆవిష్కరణ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా విభజించి నూతన చట్టాలను తీసుకురావడం జరిగింది ఈ నూతన చట్టాలు అమలు అయితే కార్మికులకు తీవ్రమైన నష్టం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించు కున్న రోజు అదే కార్మికుల హక్కుల కోసం పోరాడిన దినోత్సవం సందర్భంగా మేడే కార్యక్రమాలను జండాలను ఆవిష్కరించి అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని నివాళులర్పించడం జరిగినది గత 140 సంవత్సరాల క్రితం కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కేంద్ర జరుగుతుందని సమ్మె చేసే హక్కును కోల్పోతామని ప్రస్తుతం 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందని కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని చేస్తున్నారని మేడే సందర్భంగా వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత చట్టాలు కొనసాగించాలని కనీస వేతనాలు 26000 రూపాయలుఅమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను ప్రత్యేక స్టేటస్ కల్పించి కొనసాగించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలు హామీని అమలు చేయాలని రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు దేవేందర్ ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు మేరుగు మదార్ బసికేశ్రీనివాస్ కనకం కృష్ణ కర్ణాకర్ యాకయ్య వెంకన్న నాగేష్ హరీష్ కోట బిక్షపతి బక్కికరుణాకర్ ఐలయ్య ఆదిరెడ్డి సూరమ్మ ఉపేంద్ర హైమ నాగమ్మ స్వరూప సుజాత బుజ్జమ్మ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి.

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,మే 1, 2026:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షించి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించాలని, రైతు నమోదు చేపట్టాలని తెలిపారు. 5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని, విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే సీజన్‌లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన -2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పంట ఉత్పత్తులు, ధాన్యం కొనుగోలు, విభిన్న పంటల సాగు, ఆదాయ అభివృద్ధి అంశాలపై రైతులకు వివరించి అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 81 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించి పని ప్రదేశాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో తగు చర్యలు చేపడతామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,మే 1, 2026:** వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, హాజీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును దృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులని అభినందించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ మరియు D M H O




**పోరు తెలంగాణ ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, మే 01:-** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థిని విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ శ్రీజ మరియూ డి ఎం హెచ్ ఓ రామారావు అభినందించారు. పాఠశాల కి చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ సారథ్యంలో అడిషనల్ కలెక్టర్ గారి కార్యాలయానికి, డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి వెళ్లి పిల్లల యొక్క ప్రగతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా అత్యుత్తమ విజయాలను సాధించి మీరు కోరుకున్న బాటలో విజయాలు సాధించాలని ప్రేరేపించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల యొక్క కృషితో ప్రతి సంవత్సరం లాగానే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అడిషనల్ కలెక్టర్ గారికి, డి ఎం హెచ్ ఓ కి తెలియజేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను తమ విద్యార్థులు 595,592, 591,590 వంటి రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని తెలియజేస్తూ ఖమ్మం పాఠశాల విద్యార్థులలో 586 మార్కులతో హరిచందన ,హర్షవర్ధన్ ఇద్దరూ, 585 మార్కులతో దేవి వెంకట సాయి, 583 మార్కులతో రోహన్ సాయి, అఖిల్,581 మార్కులతో సాయి దీక్షిత్,రిషిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు.డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులు, విద్యార్థుల నిరంతర కృషితో ఈ విజయం సాకారమైందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రతిభకు పట్టం

### ఆర్యవైశ్య సంఘం సన్మానం

### ప్రతిభావంతులకు బహుమతులు

### పోటీతత్వానికి ప్రోత్సాహం



**పోరు తెలంగాణబోనకల్, మే 01 :** బోనకల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు.సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకుని కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడం, వారిని మరింత ఉత్సాహపరచడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోణతాలపల్లి పార్థ సాయి అన్వేష్, చవట వెంకటరమణ కౌశిక్, సుగ్గల కీర్తన శ్రీ అన్షితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డు - 2026 అందుకున్న జర్నలిస్ట్ దుర్గ భవాని






**పోరు తెలంగాణ ప్రతినిధి:** సామాజిక సేవా రంగంతో పాటు జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న పారువెల్లి దుర్గ భవాని కి "వీ ఫర్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ వార్షికోత్సవ వేడుకల్లో "అల్లూరి సీతారామరాజు ఎక్సలెన్స్ సర్వీస్ అవార్డు - 2026" ప్రదానం చేయడం జరిగింది. రాజమండ్రి కేంద్రంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్, సమాజ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి ఈ అవార్డులను అందజేస్తోంది. ఆమె ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఫైనాన్సియల్ కన్సల్టెంట్ గా,సామాజిక సేవ, మహిళా సాధికారత, మానవ హక్కుల పరిరక్షణతో పాటు జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. అలాగే మీడియా రంగంలో ప్రజలకు నిష్పక్షపాత సమాచారం అందిస్తూ, సామాజిక చైతన్యానికి తోడ్పడుతున్న సేవలను ట్రస్ట్ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, మిత్రులు, అభిమానులు అభినందించారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరం

### జిల్లా కలెక్టర్ అంకిత్

### మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోస"కార్యక్రమం




**భద్రాద్రి కొత్తగూడెం(మే1, పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాల భరోసా' కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,?న్యూరో డెవలప్‌మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత) సమస్యలు,?శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించాలి. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మి ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుని రక్తంతో ఎరుపెక్కిన జెండానే ఎర్రజెండా.

### కొత్తగూడెం జిల్లాలో

### ఘనంగా సిపిఐ సిపిఎం ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ ల ఆధ్వర్యంలో 141 మే డే ఉత్సవాలు




**కొత్తగూడెం మే 1 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** మేడే ఉత్సవాలను సిపిఐ ,ఏఐటీయూసీ సిపిఎం సిఐటియు ఎంఎల్ మాస్ లైన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లాలలో పెద్ద ఎత్తున 141 వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ గ్రామాన బస్తీలలో, శాఖలలో, కార్మిక వాడల్లో మేడే జెండాలను సుమార300 జెండా లాను ఎగరవేశారు. బొగ్గు ముఠా కొత్తగూడెం మణుగూరు కార్యాలయం ముందు వామపక్షాల కార్మిక సంఘ నాయకులు రాష్ట్ర సమితి సభ్యులు మేడే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో ఆనాడు కార్మికులను వెట్టి చాకిరి చేపిస్తా ఉంటే 16 గంటల పని విధానాన్ని తీసివేయాలని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ తోటి చికాగో నగరంలో పెద్ద ఎత్తున కార్మికులు నిరసన ఆందోళన పాల్గొంటే దానిమీద జరిగినటువంటి కాల్పులు ఆందోళనలో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో రక్తతర్పణతో ఆనాడు అంతర్జాతీయంగా కార్మికులకు మద్దతుగా ఆందోళన కొనసాగాయి. ప్రభుత్వం దిగివచ్చి మే ఒకటవ తేదీని కార్మిక దినంగా లేబర్ డే గా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసిన రోజుగా మేడే నిర్వహించుకుంటున్నామ , నాటినుండి కార్మికులు త్యాగంతో పోరాటం మేడేగా జరుపుకుంటున్నామని ,141 మేడే జరుపుకోవడం సంతోషమని, ఈ 141 వ సంవత్సరాలలో కార్మికులు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు కొనసాగించి ,కార్మిక సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి, 44 చట్టాలను సాధించుకున్నారని, వీటిని కావాలని ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం అణిచివేయాలని ధోరణతో 44 చట్టాలను రద్దుచేసి నాలుగు బార్కోడ్లుగా నల్ల చట్టాలను తయారు చేయాలని సంకల్పించిందని, దీనిని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేడే ఉత్సవాలు మణుగూరు భద్రాచలం అశ్వరావుపేట ఇల్లందు టేకులపల్లి బూర్గంపాడు చర్లఏరియాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

## మండే వేసవిలో ప్రయాణం కూల్..కూల్.. మెరుగైన ఏసీతో వచ్చే టాప్ కార్లు ఇవే..!







భారతదేశంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఎండల్లో ప్రయాణం అంటే పెద్ద ప్రహసనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సౌకర్యవంతమైన ప్రయాణానికి మండే వేసవిలో సమర్థవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు కలిగిన కార్లు ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా పట్టణాల్లో కార్లల్లో ప్రయాణించాలంటే సమర్థవంతమైన క్యాబిన్ కూలింగ్ అవసరం. వేడిని సులభంగా అధిగమించడానికి అత్యంత ప్రభావవంతమైన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను అందించే భారతదేశంలోని ఐదు కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. మారుతి సుజుకి డిజైర్ ప్రయాణికులకు సౌకర్యవంతమైన క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది. అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది. హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది.

2 / 5

హోండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హోండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హోండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

3 / 5

మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్).

4 / 5

టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు. టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్, ఫంట్ సీట్ ప్యాసింజర్‌కు కస్టమైజ్డ్ ఉష్ణోగ్రత సెట్టింగ్‌ను అనుమతిస్తుంది. ఈ ఎస్‌యూవీ క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం ఏక్యూఐ డిస్ప్లేతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్ను అందిస్తుంది. టాటా హారియర్ రూ. 14.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో కొనుగోలు చేయవచ్చు.

# సామాన్య ప్రజలపై కక్షగట్టిన ప్రభుత్వాలు



అబద్ధాలతో అమాయక ప్రజలను నమ్మించి ఎన్నికలలో గెలిచాక ఊసరవెల్లులు కూడా సిగ్గుపడేటట్టు ఈ నాయకులు ఎందుకు తయారవుతున్నారు? వారిలో కనీస మానవ విలువలు లేకనా, లేక ప్రజల బుద్ధి మందగిస్తున్నదా? దీనికి ఏది కారణమైనా, బలయ్యేది మాత్రం నిస్సహాయులైన సామాన్య ప్రజలే! ప్రస్తుతం మన దేశ పరిస్థితి గమనిస్తే ఈ నరబలి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తుంది. గుజరాత్‌ను అప్రతిహతంగా మూడు సార్లు గెలిచి పాలించిన ప్రస్తుత ప్రధానమంత్రి పాలన ఆ రాష్ట్రంలో ఎలా జరిగిందో ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో చేస్తున్నట్టే ప్రజాధనం కోట్లల్లో ఖర్చుపెట్టి మోదీ మానియా సృష్టించి తప్పుడు ప్రచారాలు చేసి ఉంటారాయన. సాంకేతికత అభివృద్ధిని స్వార్థ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో పాశ్చాత్య రాజకీయ నాయకులు మన ప్రధానమంత్రి దగ్గర నేర్చుకోవాలి.

అసలు ఇది మౌఖికంగా మొదలుపెట్టినది ఆయన కంటే సీనియర్‌ని, యాభై ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్నవాడినని ప్రచారం చేసుకునే నారా చంద్రబాబు నాయుడు. పదే పదే చెయ్యని పనులు తానే చేశానని చెప్పడంతో దేశంలో, రాష్ట్రంలో నిరక్షరాస్య, అమాయక పల్లెటూరి ప్రజలు, ఆయన వలన లబ్ధి పొందిన ఇతర అక్రమ వ్యాపారాలు చేసేవాళ్లూ నమ్మే పరిస్థితి వస్తుంది. నిన్న మొన్న కడపలో బాబు చేసిన ప్రసంగం విన్నాం. తను 1999 నుంచీ 2004 వరకు వేసిన పునాదుల మీద కేసీఆర్ నడిచి తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించగలిగారని పాపం ఆ అమాయక ప్రజలకు చెప్పారు. మానవ చరిత్రలో ఇప్పటిదాకా అత్యంత ధనవంతుడు హైదరాబాద్ రాష్ట్ర అధిపతి నిజాం అన్న సంగతి పాపం ఆంధ్ర ప్రాంతం వారికి ఏమి తెలుస్తుంది? అయితే ఇప్పుడున్న భారతదేశ రాజకీయ నాయకులలో బాబు గారు అత్యంత ధనవంతుడన్న విషయం అందరికీ తెలిసిందే! మరి 1978లో రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఈయన ఉమ్మడి ఆస్తి రెండెకరాలు మాత్రమే ఉన్నవాడు.

బాబు సంపద తాను అధికారంలో ఉన్న పద్నాలుగేండ్లలోనే సంపాదించారన్నది తేటతెల్లం, ఎలా సంపాదించాడో అన్నదానికి మనకు రుజువులు దొరకకపోయినా! ప్రస్తుతం మోదీ, అదానీ, అంబానీ సాలెగూడు ప్రజలను కీటకాలని చేసి మింగేస్తుందన్న విషయాలు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. 2014 ఎన్నికలకు ఆయన ఇస్తానన్న రూ.15 లక్షల ధనం 11 ఏండ్లయినా ప్రజలకు పైసా కూడా అందలేదు. కానీ, ఈ 11 ఏండ్లలో మోదీ వేల కోట్లు ప్రజా ధనం వెచ్చించి 154 విదేశీయాత్రలు చేశారన్నది మాత్రం సత్యం. పాపం 10 లక్షల డ్రెస్సు, 2 లక్షల నల్ల కళ్లజోడు, ఒక లక్ష రూపాయల బూట్లు ధరించి ఆ యాత్రలు చేసినా ఫలితం దక్కలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతీయులని నిర్దాక్షిణ్యంగా చంపినా, ఈ విశ్వ గురువు అనుకుంటున్న వారికి ఏ ఒక్క దేశమూ అండగా నిలవలేదు, రష్యాతో సహా. మరి ఈ పదకొండేండ్లు ఇటు ప్రజలకు ఏమి చెయ్యక, అటు విదేశాలలో పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు సంపాదించక ఈయన ఏమి ఉద్ధరించినట్టు? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడం, గెలిచిన విపక్ష నాయకులను భయపెట్టో, డబ్బిచ్చో కొనేయడం తప్ప ఈయన ఏమి సాధించినట్టు. అత్యంత వైవిధ్యం కలిగిన దేశంలో మత విద్వేషాలను రగిలించి, ప్రజలను విడదీయటం, విపక్షాల మీద అధికారం ఉపయోగించి కక్ష తీర్చుకోవటం తప్ప ఈయన ఆత్మకథలో ఇంకేముంటుంది?

ఇక యాభై ఏండ్ల రాజకీయ అనుభవజ్ఞుడు, తెలంగాణలో సర్ప్లస్ ధనం దోచుకొని, ఉద్యోగాలు, వ్యాపారాలు, తన వర్గం వారికి దోచిపెట్టి, భూములు ఆక్రమించి, ఏ సంక్షేమమూ తెలంగాణ వారికి రాకుండా జాగ్రత్త వహించి, 58 ఏండ్ల వలస పాలనలో జరిగిన 35 వేల రైతు ఆత్మహత్యలలో సింహభాగం ఆయన పాలనలో జరగగా నేతన్నల కడుపులు మాడ్చి, వేలమంది యువకులను నక్సలైట్ల నెపంతో చంపించి, కేవలం ఆంధ్ర వ్యాపారస్థులను అపర కుబేరులని చేసినది ఈయన ప్రజా పాలనే. రెండు కండ్ల సిద్ధాంతం వల్లిస్తూ, తెలంగాణ అన్న పదాన్ని అసెంబ్లీలో వాడొద్దని నిషేధించిన నియంత ఈయన. పోనీ తెలివి ఉందా అంటే మోసపూరిత విధానాలే కానీ ప్రగతికి కావలసిన మేధ లేదు. మూడేండ్లలో కట్టబడిన తెలంగాణ సచివాలయం లాంటి భవనం తన అమరావతిలో ఒక్కటీ కట్టలేకపోయారు. పదేండ్లలో వెనుకబడిన తెలంగాణ అని ముద్రవేసిన ఈ రాష్ట్రం ఒక మేధావంతుడి చేతిలో అన్నిరంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది.

ఇక మన రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి మోసపూరిత విధానాలలో చంద్రబాబు గురుకులంలోనూ, కక్ష సాధింపు విధానాలలో గుజరాతీ గురుకులంలోనూ ఉన్నతస్థాయి శిక్షణ పొందిన నాయకుడు. సామాన్య ప్రజలను పీడించటానికి బహుశా ఏ నియంతకూ ఈయనకు వచ్చినన్ని ఆలోచనలు వచ్చి ఉండవు. చెరువుల పరిరక్షణ పేరిట బీదవారి ఇండ్లు కూల్చడం, ట్రాఫిక్ నియంత్రణ కోసమని చిరు వ్యాపారులను తరిమెయ్యడం, స్వపక్ష నాయకులను కాపాడుతూ, విపక్ష నాయకుల నిర్మాణాలు కూల్చేయటం, పచ్చని పొలాలలో ఫార్మా కంపెనీ పేరిట విధ్వంసం, ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీల కోసం బక్క రైతుల భూములు లాక్కోవటం, బడుగు రైతుల భూములలో గోశాలలు వంటివి సామాన్యులకు ప్రత్యక్షంగా నష్టం కలిగిస్తే, కాళేశ్వరం వంటి ప్రాజెక్టును బద్నాం చేసి, ఇతర ప్రాజెక్టులు పూర్తిచెయ్యకుండా, తెలంగాణను అత్యంత నష్టపరిచే బనకచర్ల వంటి ప్రాజెక్టుల మీద, నీటి చౌర్యం మీద నోరు మెదపకపోవటం తెలంగాణ వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు అడుక్కు తినాల్సిన పరిస్థితి అంటూనే ప్రపంచ అందాల పోటీలు, రాష్ట్రంలో కరెంటు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు విద్యుత్తు ప్లాంట్లు పెడతామనడం ఏ రకమైన తెలివో ప్రజలే తేల్చుకోవాలి